

'ఏయ్! రాణి ఏ రూములో ఉంది?''

''రాణీయా! ఎవరుసార్? ఆ పేరుతో
వరూ రూము తీసుకోలేదే!''

''ఇక్కడగాకపోతే యింకెక్కడుం
ంది-మీ మేనేజరుగాడెక్కడ కోమటి
క్కలు వేస్తున్నాడా? దానితోనేగా మీ
ానేజరు సంపాదించింది నేనే ఎంతో
యిచ్చాను ప్రతి సారీ పాతిక. అది అత
డికి మామూలు ఎక్కడుందో చెప్పు,దాన్ని
ఉంచుకొని సంవత్సరం అయ్యింది.
ఎన్నాళ్ళనుండో వెతుకుతున్నా... రోజు
రోజుకు బాగుండేది అది నీకు ఎప్పుడూ
తగల్లేదా పంతులూ, మీ ప్రొప్రయిటరు
...రమణయ్య ..డాఫరుగాడు ఎక్కడుం

టున్నాడు. ఎంత సంపాదించాడో తెలుసా అంతా గుఱ్ఱాలమీద పెట్టాడటగా...పాపం సొమ్ము ఉంటుందా?ఈ గుఱ్ఱాలమీద సంపాదించాడు ఆ గుఱ్ఱాలమీద పెట్టాడు. పాపం వాడ్ని చూస్తే జాలేస్తుంది .వాడి పెళ్ళాం వాడ్ని చేరనివ్వదు. వాడికి దేని తోనో సంబంధం ఉందని వాడ్నియింట్లో తంతుంది. ఎవరి బిజినెస్ వాళ్ళదేలే నా కెందుకులే వాళ్ళ గొడవ . రాణి ఎక్కడుందో చెప్పు. నీ మామూలు నీకు ఇస్తాలే. నే నొస్తే పంపవద్దని చెప్పిందా? "ఎందుకు రాణీ! నీకీ బ్రతుకు నాతో వచ్చేయి అని ఎన్నిసార్లు చెప్పానో వింటేనా! నేనంటే దానికి భయంలే నాతో వచ్చేయి మంటానని ... యింతకూ రాణీ "

"ఏమిటండీ— యీ గొడవ— కస్టమర్సుకు డిస్టర్బెన్సు."

"డిస్టర్బెన్సా! నేనూ కస్టమర్ నేగా అయామ్ యువర్ ఓల్డు కస్టమర్ ను ఆ మేనేజరుగాడు నన్ను, దాన్ని గుల్లచేసాడు. ఇంతకీ అది ఎక్కడుందో చెప్పు-మామూలు మామూలే చెప్పు దాన్ని చూసేవరకు నేను వదలను. చెప్పకపోయావా? నా సంగతి తెలుసో లేదో—విన్నా నీ హోటల్ని—

"ఏమిటండీ—తాగి గొడవ యిక్కడ —మీరు వెళ్ళక పోతే— పోలీసులకు రిపోర్టు చేయవలసివస్తుంది."

ఏదీ— పిలువు— పోలీసులను పిలువు పంతుల్గూ— నీ హోటల్లో జరిగే వ్యాపారం బయటపడుతుంది. పోలీసులు నన్ను కొట్లో పడేస్తారు అంతేనా మీ వ్యాపారం గోవిందా! మీ ప్రొప్రయిటరుకు యిన్ కమ్ ఉండదు—మీమేనేజరుకు మామూళ్ళు పోతాయి— పిలువు పోలీసులను పిలుస్తావా? పిలువు—అప్పుడు గాని అందరకూ తెలియదు—యీ హోటల్-మీ ప్రొప్రయిటరు భార్య సంపాదనని— అది నా ఓల్డు ఫ్రండులే—యింతకూ పెద్దమొత్తానికి —దాన్ని ఏదైనా కంపెనీ మేనేజింగు డైరెక్టరు బంగాళాకు పంపేరా?"

* * *

"ఏమిటండీ—ఆ గొడవ—ఎవడో తాగుబోతులా గున్నాడు—"

"ఏమీలేదు—ఈ హోటల్లో— ఒక అమ్మాయి ఉందట — ఆ అమ్మాయి కోసం.

"అతగాడికి చుట్టమా?"

"కాదు—"

"ఎవరో—అమ్మాయితో— వీడికేం పని."

"ఆ అమ్మాయితో —వీళ్ళ — బిజినెస్ .."

"అయితే. . ఎవడయితే ఏం?— దానికి కావలసినది డబ్బేగా—యీ గొడవంతా ఎందుకూ? భలేహోటలు దొరికింది లే మనకు..."

"యిష్టాయిష్టాలతో పనిలేదా? ...ఆ అమ్మాయికీ మనస్సుంది "

"డబ్బుకు వొళ్ళు అమ్ముకునేదానికి యిష్టాలూ మనస్సూ .. బాగా ఉంది వేదాంతం "

"ఒక స్త్రీ తోటి స్త్రీని గురించి అలా తేలికగా అసహ్యంగా ..మాట్లాడటం. ."

* * *

"రాణీ...రాణీ.. తలుపు తియ్యి..."

"ఎవరూ?...పిలుపడదు..."

"పోలీసులు వస్తున్నారు... ఎవడో బయట నిన్ను గురించి గొడవచేస్తున్నాడు

కష్టమర్. ఎవరో పోలీసులకు ఫోన్ చేసాడు. . తొందరగా.''

''పోలీసులా...వస్తున్న ''

''ఎవరూ . బాత్ రూములో ఉంచావా? ఓ మీరా . ఆ ఆఫీసరుగారా? , మాంచి ఖాతాలు దొరికి ఉండాలి.. ఆఫీసులో బయటకు ఆఫీసుపని మీద బయటకువెళ్ళి నట్టు ఉంటుంది. .ఇంటిదగ్గర .మీ భార్య. భారతనారి .. తమరు శ్రీరామచంద్రులను కుంటూ ఉంటుంది.. సరే .. పోలీసులు వస్తున్నారు ,, మీరు యీమె మీ భార్య అని చెప్పాలి లేక పోతే...''

''భార్య . అనా!''

''కాదా? . మీ డిగ్నిటీకి భంగమా .. సార్... యిప్పటికిపరకూ ..''

''గొడవచేయకు బాబూ. . ఎంత కావాలో ..''

''నీలాంటి వాళ్ళే. . ఆ వచ్చే పోలీసు వాళ్లకూడ వాళ్ళతో బేరమాడు ఆఫీసులో ఫైళ్ళు అనుకున్నారా? ''

''నీ కాళ్ళు పట్టుకుంటాను ఉద్యోగం.''

''నీవు దులుపుకుపోతావ్ . పెద్దమనిషి గానే చెలామణి అవుతావు ..అదే పాపి .. దాన్ని కొట్టి కొట్లో పడేస్తారు ఛీ . నీ వుంటే ప్రమాదంకూడాను . పో .''

''రాణి . తొందరగా. . నీ పెట్టెలో. మంగళసూత్రంతీసి కట్టుకో నేను నీ మొగుడ్నని చెప్పు . నేనూ అలాగే చెబుతా. పాతకేసు కాదుగదా?''

''కాదు .''

''అయితే . ఫర్వాలేదు తొందరగా . సూత్రం కట్టుకో యీపెట్టె . యిక్కడ బోయిదిలే నాదని చెప్పు .''

''మీరు ''

''నే నెవరి నైతే ఏం? సూత్రం.. నీవేకట్టుకున్నావుగా ..నీవు నాకు తెలుసు. నేను నీకు గుర్తుండకపోవటం... సహజమేగా .-

''మీరు అలా అనకండి ''

''అయితే చెబుతా విను నెలరోజుల నాడు ... మరొక హోటల్లో. ,నీమకాం... అప్పుడు కలుసుకున్నాం . . నే నొక పెద్ద కంపెనీ మే నే జ రు న నీ. నెల కొకసారి పిటీకి ఆఫీస్ పనిమీదవస్తూ ఉంటాననీ వచ్చినప్పుడల్లా . రెండు మూడు రోజులుంటాననీ చెప్పాను ఇంటి ఖర్చులన్నీ నేనే పెట్టుకొని ఖర్చులకు నీకు నెలకు 500 రూపాయిలు యిచ్చే టట్టూ నేను లేనప్పుడు నీ బిజినెస్ నీదేననీ, వప్పుకుంటావా అని అడిగాను నీవు ఎగిరి గంతేశావ్ ఖర్చులకూ, హోటల్ ప్రొప్రయిటరును వదిలించుకుంటానికీ ముందుగా, నాలుగువేలు అడిగావు సరే నన్నాను కూడాను ఆ రాత్రి ఎవరినీ పంపవద్దని మేనేజరుకు చెప్పావు నన్ను వదిలిపెట్టలేదు నీవు డబ్బుకూడా తీసుకో లేదు ఇప్పుడయినా గుర్తు వచ్చిందా? పాపం అంతా నమ్మి ఉంటావ్ నీకోసం నేను అలా అబద్ధాలాడాను నేను దిక్కూ మొక్కూ లేని ఒక గుమస్తాగాడ్ని నీవు యిక్కడున్నావని తెలిసింది క్షమార్పణ కోరాలని వచ్చాను. బయిట గొడవ అంతా విన్నాను ఎవరో వస్తున్నట్టుంది. నేను పడుకొనుంటాను నీవు స్నానం చేస్తూ ఉండు . ఈ రూము ఎవరి పేరుతో బుక్కు అయ్యి ఉంది?''

''రామారావు అండు ఫ్యామిలీ ''

''సరే నా పేరూ రామారావే.'' ★